# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 22-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో 751 పౌర సేవలను మన మిత్ర పేరిట వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
2. **విజయవాడ దసరా ఉత్సవాలకు 4 వేల 500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాటు చేశామని హోంశాఖ మంత్రి వి. అనిత పేర్కొన్నారు.**
3. **రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లాలకు అనుగుణంగా గ్రంథాలయాలను ఏర్పాట్లు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శాసన సభలో వెల్లడించారు.**
4. **దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడలో ఈరోజు నుంచి "విజయవాడ ఉత్సవ్"ను నిర్వహిస్తున్నారు.**

==========================

రాష్ట్రంలో 751 పౌర సేవలను మన మిత్ర పేరిట వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో 'సివిల్ సర్వీసెస్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' పేరుతో నిర్వహిస్తున్న 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సును ముఖ్యమంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో ఈ సేవ, మీసేవల ద్వారా ప్రభుత్వ పాలన, పౌర సేవలను ప్రజలకు మరింత చేరువచేశామని చెప్పారు. అమరావతిని క్వాంటం వ్యాలీగా మారుస్తామని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్.. 30 సెకన్లు

--------------------------

విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీకనకదుర్గ అమ్మవారు ఈరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులు వంగలపూడి వి. అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఎస్పీ సీపీ రాజశేఖర్‌బాబు తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం హోంశాఖమంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, తెలుగు ప్రజలందరికీ దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేశారని.. 4 వేల 500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.

--------------------------

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు 3వ రోజు తిరిగి ప్రారంభమైయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఉభయ సభలలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో గ్రంథాలయాలకు నిధుల కేటాయింపుపై శాసనసభ్యులు అడిగిన ప్రశ్నకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లాలకు అనుగుణంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని వెల్లడిస్తూ...

వాయిస్.. 33 సెకన్లు

అలాగే ఈరోజు శాసనసభలో వ్యవసాయంపై లఘు చర్చ జరగనుంది.

---------------------------

కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను- జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు. మార్పులు చేసిన జీఎస్టీ ఈరోజు నుంచి అమలులోకి రావడంపై విజయవాడలో ఆయన ఈ రోజు పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్...31 సెకన్లు

---------------------------

దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడలో ఈరోజు నుంచి "విజయవాడ ఉత్సవ్" ను నిర్వహిస్తున్నారు. ఈ రోజు నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ నగరంలోని మూడు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగనుంది. కృష్ణా నది వద్ద ఉన్న పున్నమి ఘాట్ వేదికపై దాండియా నృత్యాలు, ఫుడ్ కోర్టులు, లేజర్ షో, వాటర్ స్పోర్ట్స్, డ్రోన్ షో, బాణసంచా ప్రదర్శనలు ఉంటాయి. గొల్లపూడిలోని వాణిజ్య మైదానంలో ఎమ్యూజ్‌మెంట్ పార్కులు, వాణిజ్య దుకాణాలు, ఓపెన్ ఎయిర్ థియేటర్, ప్రముఖ గాయకుల సంగీత పదర్శనలు ఏర్పాటు చేశారు.

అలాగే తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాలల్లో.. కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు, నాటకాలు, హరికథలు, బుర్రకథలు, తోలు బొమ్మలాటలు వంటివి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

---------------------------

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతను ఇవ్వాలని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సూచించారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వచ్ఛ బనగానపల్లె కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల సేకరణకు 2 నూతన ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా పట్టణాలలో రవాణా సౌకర్యాలను

కేంద్రప్రభుత్వం ఎలా  మెరుగుపరిచిందో ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ (1:25)

-----------------------------

ఉత్తర బంగాళాఖాతంలో ఈరోజు అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడుతుందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

-----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 126వ సంచిక ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రసారం కానుంది. "మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 26వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

-----------------------------

విజయవాడ,విశాఖపట్నం మెట్రో రైళ్లకు టెండర్లను పిలిచామని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పీ రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ మేరకు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయం నుంచి ఆయన ఈ రోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మెట్రో మొదటి దశకు విశాఖపట్నంలో 46.23 కిలోమీటర్లు, విజయవాడలో 38 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులకు టెండర్లు పిలిచామన్నారు.

=====================